క్లుప్తంగా

గంగమ్మ ఆలయ హుండీ లెక్కింపు



ఆలయ హుండీని లెక్కిస్తున్న అర్చకులు, ఆలయ ప్రతినిధులు

చింతకొమ్మదిన్నె : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కొత్తపేట శ్రీ గంగమ్మతల్లి ఆలయంలో మంగళవారం హుండీ ఆదాయాన్ని ఆలయ అధికారులు లెక్కించారు. ఆలయ చైర్మన్ పీబీ విశ్వనాథరెడ్డి, ఆలయ ఈవో పి.సురేష్ కుమార్‌రెడ్డి, ఆలయ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. రెండు నెలలకు సంబంధించి హుండీ ఆదాయం రూ.1,95,650 వచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పుల్లయ్య, ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

కొండాపురం : మండలంలోని దొంకపల్లె గ్రామంలో మంగళవారం స్థానికుల సమాచారం మేరకు పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అరెస్ట్ చేసి వారినుంచి రూ.13,300 నగదును స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ యోగీంద్ర తెలిపారు.

గరుడ వాహనంపై మాధవస్వామి



పెద్దముడియం : పెద్దపసుపుల గ్రామంలో మాధవ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం అర్ధరాత్రి మాధవస్వామి గరుడ వాహనంపై గ్రామంలోని వీధుల్లో దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా సమస్త వాహనాల్లో సర్వ శ్రేష్టమైన గరుడ వాహనంపై స్వామి వారిని దర్శించుకుంటే స్వర్గం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం.

నేడు రథోత్సవం

శ్రీ మాధవస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం సాయంత్రం 3 గంటల నుంచి మాధవస్వా మి రథోత్సవ కార్యక్రమం జరుగునని ఆలయ చైర్మన్ ఎల్.శ్రీనువాసులరెడ్డి తెలిపారు. కార్యక్రమానికి భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలి



మైలవరంలో సాయుధ బలగాలతో కవాతు నిర్వహిస్తున్న సీఐ గోపాల్‌రెడ్డి

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జమ్మలమడుగు రూరల్ సీఐ కె.గోపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మైలవరం మండల కేంద్రంలో ఆయన సాయుధ బలగాలతో గ్రామంలో కవాతు నిర్వహించి మాట్లాడారు. గ్రామాల్లో ఏ మాత్రం గొడవలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రౌడీషీటర్లపై ప్రత్యే నిఘా పెట్టామన్నారు. కార్యక్రమంలో మైలవరం ఎస్ఐ రెడ్డి సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్రను విజయవంతం చేయండి

పులివెందుల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు ఇడుపులపాయ నుంచి చేపట్టనున్న మేమంతా సిద్ధం బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ వర్గాలు పిలుపునిచ్చాయి. ప్రొద్దుటూరు బైపాస్ రోడ్డులో తిమ్మయ్య కల్యాణ మండపం మైదానంలో బస్సుయాత్ర బహిరంగ సభ నిర్వహించనున్నారు. రాష్ట్ర డైరెక్టర్లు, చైర్మన్లు, కౌన్సిలర్లు, బూత్ కమిటీ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, మహిళా కార్యకర్తలు, మహిళా సంఘాలు బుధవారం ఉదయం 11 గంటలకు మీకు కేటాయించిన బస్సుల వద్దకు చేరుకుని మల్లేల గ్రామం వద్ద ఏర్పాటు చేసిన విందులో పాల్గొని ముద్దనూరు, జమ్మలమడుగు మీదుగా ప్రొద్దుటూరులో జరిగే బస్సు యాత్ర బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ వర్గాలు తెలిపాయి.

ఆర్టీపీపీ సీఈకి వినతి

ఎర్రగుంట్ల : ఏపీ జెన్‌కోలో పనిచేస్తున్న ఉద్యోగులకు బయో మెట్రిక్ అటెండెన్స్‌ను వేతనాలకు లింక్ చేసే ఆదేశాలను ఉపసంహరించుకోవాలని డాక్టర్ ఎంవీఆర్ ఆర్టీపీపీలోని అన్ని యూనియన్ల అసోసియేషన్స్ నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం డాక్టర్ ఎంవీఆర్ ఆర్టీపీపీ సీఈ గౌరీపతికి వారు వినతిపత్రం అందజేశారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం



కోట్లూరులో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి



కొండాపురం : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

వల్లూరు : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ అభ్యర్థులకు ఓట్లు వేసి జగనన్నను మళ్లీ ఆశీర్వదించడం ద్వారా మరో సారి సీఎంగా చేసుకుందామని కమలాపురం ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. వల్లూరు మండల పరిధి కోట్లూరు గ్రామ పంచాయతీలోని కోట్లూరు, బాకరాపురం, బీచువారిపల్లె గ్రామాల్లో వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలు వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు ఇంటింటికీ తిరిగి వైఎస్ఆర్‌సీపీ కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, కమలాపురం అసెంబ్లీ అభ్యర్థి పీ రవీంద్రనాథరెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. జగన్ మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు ఇంటి వద్దకే అందుతాయన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే గతంలో మాదిరిగా జన్మభూమి కమిటీలు ఇష్టా రాజ్యంమేలుతాయన్నారు. అందరికీ మేలు చేసే జగన్ సారథ్యంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకట సుబ్బయ్య, వైఎస్ఆర్‌సీపీ నేతలు నాగిరెడ్డి, మస్తాన్, వెంకటసుబ్బారెడ్డి, తాడిగొట్ల అమర్‌నాథరెడ్డి, శివకుమార్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రామకృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, వెంకటరమణారెడ్డి, అంకిరెడ్డి, ఏసయ్య, పుల్లయ్య, నత్తర్‌షా వలి, రఘు, కృష్ణారెడ్డి, ఓబీ సుబ్బారెడ్డి, ఇందిరెడ్డి శంకర్‌రెడ్డి, నాగసుబ్బారెడ్డి, జగన్ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరో సారి జగనన్నను సీఎం చేసుకుందాం

కొండాపురం : రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించిన సీఎం వైఎస్ జగనన్నను మరో సారి సీఎం చేసుకుందామని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని కె.సుగుమంచిపల్లె గ్రామంలో ఆయన ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. దేశంలో ఎక్కడాలేని విధంగా గ్రామ సచివాలయం వ్యవస్థను తీసుకువచ్చి వలంటీర్లతో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ఇంటి వద్దకే అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మహిళలకు డ్వాక్రా రుణ మాఫీ, వైఎస్సార్ ఆసరా, అమ్మ ఒడి, వైఎస్సార్ చేయూత పథకాలు అందించి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేశారన్నారు. ఎన్నికల సమయంలో చెప్పిన హామీలను 98 శాతం పూర్తి చేశారన్నారు.

గతంలో చంద్రబాబు పాలన ప్రస్తుతం వైఎస్ జగనన్న పాలన వ్యత్యాసం గమనించి ప్రజలు ఓటు వేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న నన్ను, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. టీడీపీ నాయకుల మాయ మాటలకు ఓటరు మోసపోవద్దని ప్రజలకు ఆయన సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు చింతారాజారెడ్డి, రాష్ట్ర కనీస వేతనాల సలహా కమిటీ చైర్మన్ ఒంటిద్దు రఘునాథరెడ్డి, మండల కన్వీనర్ జగదీశ్వర్ రెడ్డి, శ్రీరంగనాథరెడ్డి, విశ్వనాథరెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, ఆది బ్రదర్స్, మండలంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బొజ్జల సుధీర్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలపై వలంటీర్లు నిరసన

పులివెందుల టౌన్ : టీడీపీ నాయకులు బొజ్జల సుధీర్‌రెడ్డి వలంటీర్లను టెర్రరిస్టులుగా పోల్చడం సరైన పద్ధతి కాదని పులివెందుల వలంటీర్లు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ ప్రతీ నెల 1వ తేదీన ఉద యం 5 గంటల నుంచే పింఛన్ పంపిణీ చేయడం జరుగుతుందని.. ఇది మీ నియోజకవర్గంలో ఏ చివర వీధిలో అడిగిన కనిపిస్తుందని, ఇది మీకు కనిపంచిలేదా? అని వారు ప్రశ్నించారు. ప్రతి నెల రైస్ బండి ఇంటి వద్దకు వచ్చి బియ్యం ఇస్తున్న సంగతి, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ మమ్మల్ని టెర్రరిస్టులుగా మాట్లాడటం సరైన పద్ధతి కాదని, ఇలాంటి ఆరోపణలు చేయడం మీకు తగదని, ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని, తప్పు తెలుసుకుని క్షమాపణ చెప్పాలన్నారు.

బేటి బచావో.. బేటీ పడావోపై అవగాహన



మాట్లాడుతున్న సీడీపీఓ సునీత

వేంపల్లె : బేటి బచావో బేటి పడావోపై అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించినట్లు వేంపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ సునీత తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ సభాభవనంలో చక్రాయపేట, వేంపల్లె మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 18 ఏళ్ల నిండకుండా ఆడపిల్లలకు వివాహం చేయరాదన్నారు. అలాగే బాలలకు సంబంధించి చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆడపిల్లలను గౌరవించినప్పుడే సమాజ పురోగతి సాధ్యమన్నారు. ఆడపిల్ల జననాన్ని ప్రోత్సహించేందుకు కృషి చేయాలన్నారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నేరమన్నారు. ఒకవేళ అలా చేస్తే శిక్షార్హులన్నారు. ఆడపిల్లలను బాగా చదివించే దిశగా అడుగులు వేయాలన్నారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ మహేశ్ మాట్లాడుతూ పిల్లలు, మహిళలు రక్షణ కోసం ఉన్న హెల్ప్‌లైన్ నెంబర్లపై వివరించారు. అడల్ప్ డేటా ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా హుస్సేన్ వల్లి ఉరుసు



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

పెండ్లిమర్రి : మండలంలోని మొయిళ్లకాల్వ గ్రామంలో వెలసిన శ్రీ హజరత్ హుస్సేన్ వల్లి ఉరుసు, శ్రీనారాయణస్వామి ఆరాధన ఉత్సవాలు మంగళవారం దర్గా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి పూజలు చేసి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

రసవత్తరంగా బండలాగుడు పోటీలు

ఉరుసు ఉత్సవాల సందర్భంగా ఆలయ అవరణలో బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి ప్రారంభించారు. ముందుగా నారాణయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్గాలో ప్రత్యేక పార్థనలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

మైనార్టీలకు అసరాగా నిలిచిన వైఎస్సార్‌సీపీ



పెద్దముడియంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న హజ్ కమిటీ చైర్మన్

జమ్మలమడుగు : ముస్లిం మైనార్టీలకు అసరాగా నిలవడంతోపాటు రాజకీయంగా శాసనసభలో మైనార్టీలకు అవకాశం కల్పించిన ఏకైక నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని హజ్ కమిటీ చైర్మన్ బద్వేల్ గౌసలాజం తెలిపారు. ఆయన మంగళవారం పెద్దముడియంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. 2014–2019 వరకు ఐదు సంవత్సరాల పాలనలో టీడీపీ ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం కేవలం రూ.2,665 కోట్లు ఖర్చు చేసిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాలలో రూ.23 కోట్లు ఖర్చుచేశారన్నారు. నలుగురు ఎమ్మెల్యేలు, మేయర్లుగా ఇద్దరిని, జడ్పీ వైస్ చైర్మన్‌గా ఒకరిని, మున్సిపల్ చైర్మన్లుగా 11 మందిని, ఎంపీటీసీ, జడ్పీటీలలో పెద్ద సంఖ్యలో ముస్లిం మైనార్టీలకు అవకాశం కల్పించిన నాయకుడు జగన్ అని కొనియాడారు. బుధవారం ప్రొద్దుటూరులో జరిగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు భారీగా ముస్లింలు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

రాహుకాల పూజలు

కడప కల్చరల్ : కడప నగరం శ్రీ విజయదుర్గాదేవి ఆలయంలో మంగళవారం భక్తులు దోష నివారణ కోసం రాహుకాల పూజలను నిర్వహించారు. తొలుత అమ్మవారి మూల మూర్తిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సామూహికంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు పూజా విధానాన్ని తెలుపుతూ కార్యక్రమాన్ని నిర్వహింపజేశారు. భక్తులు ఈ సందర్భంగా అమ్మవారికి నిమ్మకాయ దీపాలను వెలిగించి మొక్కుకున్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి



మార్నింగ్ విజిట్‌లో అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ ప్రవీణ్‌చంద్

కడప కార్పొరేషన్: కడప నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని నగరపాలక కమిషనర్ జీఎస్ఎస్ ప్రవీణ్‌చంద్ అన్నారు. అన్నమయ్య జంక్షన్ నుంచి గోకుల్ జంక్షన్, దేవుని కడప రోడ్, మాచుపల్లి జంక్షన్‌లను ఆయన మంగళవారం పరిశీలించారు. అనంతరం అల్మాస్‌పేట, వినాయక నగర్ వద్ద నిర్మిస్తున్న గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్ పనులను పరిశీలించారు. అన్నమయ్య సర్కిల్ వద్ద ఫౌంటేన్ ఏర్పాటు చేయాలని, క్రిష్ణా సర్కిల్ వరకూ ఏర్పాటు చేస్తున్న డ్రైనేజీకాలువపై స్లాబ్ వేయాలన్నారు. క్రిష్ణా సర్కిల్ నుంచి పొట్టి శ్రీరాములు సర్కిల్ వరకూ ఉన్న డివైడర్ మధ్యలో మొక్కలు నాటాలన్నారు. గోకుల్ సర్కిల్ వద్ద డ్రైనేజీ కాలువలకు కనెక్షన్ ఏర్పాటు చేయాలన్నారు. దేవునికడప రోడ్డులో డివైడర్లలో వీధి దీపాల స్తంభాలను మోడల్ ప్రకారం ఏర్పాటు చేయాలన్నారు. గౌస్ నగర్ పాఠశాల వద్ద నిర్మిస్తున్న కాలువను త్వరగా పూర్తి చేయాలన్నారు. మార్కెట్ యార్డు నుంచి గౌస్ నగర్ వరకూ అప్రోచ్ ఏర్పాటు చేయాలన్నారు. మాచుపల్లి జంక్షన్‌లో ఫౌంటేన్ నిర్మించి, మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించాలన్నారు. రిమ్స్ అండర్ బ్రిడ్జి వద్ద చెత్తను మూడు రోజుల్లోపు శుభ్రం చేయాలన్నారు. శిల్పారామం, సింగపూర్ టౌన్‌షిప్, కేంద్రీయ విద్యాలయం వరకూ ఇరువైపులా ఉన్న చెత్తను శుభ్రం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ అధికారులు, ఆర్అండ్‌బి అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి మూల్యాంకనం

వైవీయూ: ఇంటర్మీడియట్ సమాధాన పత్రాల మూల్యాంకనంలో భాగంగా బోటనీ, జువాలజీ, కామర్స్ సబ్జెక్టుల మూల్యాంకనం ఈ నెల 27వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు ఆర్ఐఓ బి. వెంకటసుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. స్పాట్ వాల్యుయేషన్ అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఆయా జూనియర్ కళాశాలల జ్ఞానభూమి లాగిన్‌లో ఉంచినట్లు తెలిపారు. అధ్యాపకులు మూల్యాంకనానికి హాజరుకావాలని సూచించారు.

గ్రామోత్సవం

బద్వేలు అర్బన్ : మండలంలోని లక్ష్మీపాలెం గ్రామంలో వెలసిన ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం స్వామి వారి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం నుంచే భక్తులు ఆలయంలో స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం స్వామి ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు భరద్వాజ్, ఆలయ కమిటీ చైర్మన్ మెంటా అశోక్‌కుమార్, కామసముద్రం హర్షబాబు, మెంటా చంద్రయ్య, పెద్ద వీరయ్య, రమణమ్మ, లక్ష్మమ్మ, సుబ్బయ్య, వెంకటసుబ్బమ్మ, చిన్నగురవయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కొయ్యబొమ్మల ప్రదర్శన



కడప కల్చరల్ : లేపాక్షి హస్తకళారూపాల ప్రదర్శనను కడప నగరంలోని లేపాక్షి షోరూంలో నిర్వహించనున్నట్లు సంస్థ ప్రతినిధి హుసేన్ తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం ప్రదర్శనను ప్రారంభించామని తెలిపారు. ఈ నెల 30వ తేది వరకు ఈ ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ ప్రదర్శనలో కొండపల్లి బొమ్మలు, శెట్టిగుంట రాజు–రాణి బొమ్మలు, వనిపెంట ఇత్తడి, రాగి వస్తువులు, లెదర్ ల్యాంప్ షేడ్స్, కలంకారి బ్యాగులు, పర్సులు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా కొండపల్లి బొమ్మల్లో పల్లకీలో వధూవరులు, ఏనుగు అంబారి, కృష్ణుడు, గోపికలు, వ్యాసుడు, గణపతి, ఒంటెద్దు బండి లాంటి బొమ్మలు కళ్లు చెదిరే రంగులతో ముచ్చటగొలుపుతున్నాయన్నారు. నగర వాసు లు ఈ ప్రదర్శనను తిలకించి అరుదైన ఈ వస్తువులను ఇక్కడే కొనుగోలు చేయవచ్చని తెలిపారు.

పది మూల్యాంకన కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలి



డీఈఓకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్టీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు

వైవీయూ: పదో తరగతి మూల్యాంకన కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు కోరారు. మంగళవారం కడప నగరంలోని డీఈఓ కార్యాలయంలో డీఈఓ ఎం. అనూరాధను కలిసి వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల శివార్జున మాట్లాడుతూ ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మూల్యాంకనంలో పాల్గొనే ఉపాధ్యాయులకు చల్లని నీరు, మజ్జిగ తదితర సౌకర్యాలను సమకూర్చాలని కోరారు. పదోతరగతికి పాఠాలు బోధించే ఉపాధ్యాయులను మొదటి ప్రాధాన్యతగా విధుల్లోకి తీసుకోవాలని, సీనియారిటీని దృష్టిలో ఉంచుకుని విధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ పి. శేషగిరిరావు, జిల్లా అధ్యక్షుడు ఎం. గంగరాజు, జిల్లా కార్యదర్శి సురేంద్ర పాల్గొన్నారు.

వైభవం.. అంకాలమ్మ బ్రహ్మోత్సవం

బి.కోడూరు : మండలంలోని మున్నెల్లి గ్రామ సమీపాన సగిలేరు ఒడ్డున వెలసిన అంకాలమ్మ బ్రహ్మోత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు బి.కోడూరు మండలం నుండే కాకుండా పోరుమామిళ్ల, బి.మఠం మండలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ధర్మకర్తలు ఓ.ప్రభాకర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ మాధవరెడ్డి, ఉప సర్పంచ్ వెంకటరామిరెడ్డి, బోడుగుండుపల్లెకు చెందిన సుడి బండ్లు భక్తులను ఆకట్టుకున్నాయి. కేశాపురం గ్రామానికి చెందిన నగదు, కుంకుమ బండి పలువురినీ ఆకర్షించింది. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు.

రసవత్తంగా బండలాడుగు పోటీలు

మున్నెల్లి అంకాలమ్మ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన బండలాడుగు పోటీలను ఆలయ ధర్మకర్తలు జగదీశ్వర్‌రెడ్డి, ఓ.ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీల్లో ప్రకాశం జిల్లా కొండపేట గ్రామానికి చెందిన కశయ్యకి చెందిన వృషభాలు బుసిరెడ్డి రాజనారాయణరెడ్డి అందజేసిన రూ.40,116లు మొదటి బహుమతిని, నంద్యాల జిల్లా మూడురాళ్లపల్లె గ్రామానికి చెందిన పులిచిన్న ఓబుల్‌రెడ్డికి చెందిన వృషభాలు సి.నాగేశ్వర్‌రెడ్డి అందజేసిన రూ.20,116ల రెండవ బహుమతిని, కడప జిల్లా నారసపురం గ్రామానికి చెందిన కామినిప్రతాప్‌రెడ్డికి చెందిన వృషభాలు బోరెడ్డిచెన్నారెడ్డి అందజేసిన రూ.10,116ల మూడవ బహుమతిని గెలుచుకున్నాయి.

రూ. 1,24,500 నగదు సీజ్

కమలాపురం : మండల పరిధిలోని పెద్దచెప్పలి గ్రామ సమీపంలోని ఆర్చి వద్ద నంద్యాల మహేష్ అనే వ్యక్తి వద్ద ఉన్న రూ.1.24,500 నగదును సీజ్ చేసినట్లు ఎఫ్ఎస్‌టీ అధికారిణి అనిత తెలిపారు. ఎన్నికల కోడ్ అమలు ఉన్న నేపథ్యంలో ఒక వ్యక్తి రూ.50వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్లకూడదనే నిబంధన ఉంది. కాగా సోమవారం సాయంత్రం మహేష్ ఆ దారిలో వెళ్తుండగా సాధారణ తనిఖీ చేశామని, అతని వద్ద రూ. 1.24,500 నగదు ఉండటం ఆ నగదును సీజ్ చేసి డీటీఓ కార్యాలయంలో జమ చేశామన్నారు. వారు సరైన ఆధారాలు సమర్పించి తమ నగదు తీసుకోవచ్చని ఆమె వివరించారు.

హోంగార్డు మృతి

కలసపాడు: మండలంలోని హృదయపేటకు చెందిన సగిలిమరియన్న (58) మరియన్న కలసపాడు పోలీసు స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్నారు. సోమ వారం ఆకస్మికంగా మృతి చెందారు. జిల్లా హోంగార్డు విభాగం ఇన్‌చార్జి ఆర్ఐ శ్రీశైలంరెడ్డి, పలువురు హోంగార్డులు, ఇతరులు మరియన్న మృతదేహాన్ని మంగళవారం సందర్శించి నివాళి అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. శ్రీశైలంరెడ్డి మాట్లాడుతూ హోంగార్డు కుటుంబాన్ని ఆదుకుంటామని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగమురళి పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు నరేన్ రామాంజులురెడ్డి

చింతకొమ్మదిన్నె : కమలాపురం నియోజకవర్గంలోని ప్రజలందరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీకేదిన్నె జెడ్పీటీసీ సభ్యుడు పి.నరేన్ రామాంజులురెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని ఇపెంట పంచాయతీ పరిధి జమాల్‌పల్లి, బోడెద్దులపల్లి గ్రామాలలో ఆయన ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు ఎక్కడ నిలిచిపోకుండా కరోనా కష్టకాలంలో సైతం అందించిన ఘనత ఒక్క ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. దేశంలో ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని విధంగా కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి వర్గానికి సంక్షేమ పథకాలు అందించామన్నారు. మే 13న జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గుడా ప్రభాకర్‌రెడ్డి, కన్వీనర్ కళా యాదవ్, మండల ఉపాధ్యక్షుడు గజ్జల సుధాకర్ రెడ్డి, ఏపీ ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కష్ణయ్య, సర్పంచ్ మల్లికార్జునయాదవ్, వర్దిరెడ్డి సురేంద్రరెడ్డి, సుబ్బరాయుడు, కొత్తపల్లి రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాడు.. ఆశీర్వదించండి



ప్రజలతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి

ఎర్రగుంట్ల : ఇచ్చిన హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించండి అని మండలంలోని పీ వెంకటాపురంలో మంగళవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి ప్రజలను కోరారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సుధీర్‌రెడ్డిలను మళ్లీ రెండవసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించి వైఎస్సార్‌సీపీని ఆశీర్వాదించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవీంద్రనాథ్‌రెడ్డి, పార్టీ నాయకులు పుల్లారెడ్డి, రామచంద్రారెడ్డి, రాజారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలను ముందుగా గుర్తించండి



మాట్లాడుతున్న తహసీల్దార్ అమర్నాథ్

వల్లూరు : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తహసీల్దార్ అమర్నాథ్, ఈవో పీఆర్‌డీ ప్రసాద్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో మంగళవారం వైఎస్ ఎంపీపీ జీ లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. నాలుగు సంవత్సరాలుగా వర్షాలు సక్రమంగా కురవడంతో తాగునీటి సమస్యలు లేవన్నారు. ఈ ఏడాది వర్షాలు తక్కువగా కురిసిన నేపథ్యంలో వేసవిలో నీటి సమస్యలు తలెత్తే అవకాశాలు వున్నాయని, వాటిని ముందుగా గుర్తించి అందరం కలిసి సమష్టిగా పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేద్దామన్నారు. వైద్యాధికారులు వేసవి నేపథ్యంలో ఎండల నుండి రక్షించుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.